షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 4 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# ఏడాది ఘనమా... గణమా?



## సూపర్ అంటున్న అధికార పార్టీ..

## ఫెయిల్యూర్ స్టోరీస్ అంటున్న ప్రతిపక్షాలు

*రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. ఏడాది పాలనలో సాధించిన రికార్డులు అన్నీ ఇన్నీకావు. ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు చేయని పనులు చేసి చూపించింది. అన్నింటిలో ముఖ్యంగా చెప్పుకోదగినది. 40 సంవత్సరాల తర్వాత ఆక్రమణలు పూర్తిగా నిలిపివేశారు. చెరువుల పునరుద్ధరణ చాలా కీలకమైన అంశం. 50 ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురైన మూసీ నది పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇచ్చింది. వాతావరణ మార్పుల సవాళ్లను ఎదుర్కొనేలా భవిష్యత్తుకు తగ్గట్టుగా మౌలిక వసతుల రూపకల్పన చేపట్టిన దేశంలో ఫస్ట్ నగరం హైదరాబాద్.భారతదేశంలో తొలి పరిశ్రమ ఆధారిత నైపుణ్య విశ్వవిద్యాలయం. దక్షిణ భారత్‌లో అతిపెద్ద క్రీడల విశ్వవిద్యాలయంతోపాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగానికి ఉచిత విద్యుత్, రైతులకు 24/7 విద్యుత్ సదుపాయం వంటివి ఇందులో కీలకమైనవిహైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ బస్సులను పూర్తిగా తొలగించింది. 3,000 వేల విద్యుత్ బస్సులు ప్రవేశపెట్టడం మరో అంశం. బాపూఘాట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద గాంధీ విగ్రహం, 200 ఎకరాల గాంధీ స్మారక నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.*

# ఖబర్దార్.. తెల్చుకుందాం రండి



**కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాస్ సవాల్**

**రీజనల్ రింగ్ రోడ్డుకు రూ.35 వేల కోట్లు కావాలి**

**మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు తెస్తారో కిషన్‌రెడ్డి చెప్పాలి**

**అడిగారు. తాగునీటి ప్రాజెక్టులకు రూ.7 వేల కోట్లు కావాలి.. ఎన్ని తెస్తారో చెప్పాలి**

హైదరాబాద్

ఢిల్లీ సహా పలు నగరాలు కాలుష్య కాసారంగా మారాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మరో పదేళ్లు విస్మరించామంటే హైదరాబాద్ కుడా అలాగే అవుతుందని చెప్పారు. వాన పడితే రోడ్లన్నీ వరదమయం అవుతున్నాయని చెప్పారు. రోడ్ల పక్కన వాటర్ హార్వెస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షానికి ట్రాఫిక్ నరకం లేకుండా ప్రణాళికలు చేస్తున్నట్లు వివరించారు. చెరువులు, - మిగతా3లో




## సీఈసీ, ఈసీ నియామకాలపై పిటిషన్ బెంచ్ నుంచి తప్పుకున్న సీజేఐ జస్టిస్ ఖన్నా..!

- సెక్షన్-7 అమలుపై స్టే విధించాలంటూ ఓ ఎన్జీవో సహా ఇతర సంస్థలు పిటిషన్‌ను దాఖలు
- శీతాకాలం విరామం తర్వాత కేసును సుప్రీంకోర్టులోని మరొక బెంచ్ విచారిస్తుంది
- అప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం సహా స్వచ్ఛంద సంస్థలు స్పందన చెప్పాలి


## హయత్ నగర్,ఎల్బీనగర్ సర్కిల్‌లలో అక్రమ నిర్మాణాలపై అధికారుల చర్యలు శూన్యం

- అనుమతులు జి ప్లస్ టు నిర్మాణం నాలుగు ఐదు అంతస్తులు
- మామూళ్లు అందితే కూల్చరు అందక పోతే కూల్చుతారనే విమర్శలు
- నిబంధనలను తుంగలో తొక్కుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలపై అధికారులకు అంత మమకారం ఎందుకో..?

**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 03**



ఎల్బీనగర్ సర్కిల్ జాంగిర్ నగర్ కాలనీలో భారీ అక్రమ నిర్మాణం ఒక అనుమతి లేని సెల్లార్, అలాగే అనుమతి జి ప్లస్ టు ఉంటే నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్న పట్టించుకోని అధికారులు. అలాగే హయత్ నగర్ సర్కిల్ లోని నాగోల్ లో ఉన్న మమతా నగర్ కాలనీ స్ట్రీట్ నెంబర్ త్రీ లో కూడా జి ప్లస్ టు అనుమతి తీసుకుని నాలుగు ఐదు అంతస్తులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణ దారుడు. ఈ అక్రమ నిర్మాణాలకు స్వయంగా అధికారులే సహకరిస్తున్నారంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు తీసుకుంటూ,అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు అంటూ ఆరోపిస్తున్న స్థానిక ప్రజలు. ఇంత పెద్ద అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు జంకుతున్నారని ప్రశ్నిస్తున్న స్థానికులు. ఈ అక్రమ నిర్మాణాల వద్ద అధికారులు చాలా గట్టిగానే దండుకున్నారేమో అందుకే ఆ అక్రమ నిర్మాణాలకు అధికారులు సైతం సహకరిస్తున్నారనే అనుమానం కూడా వ్యక్తం అవుతుందంటున్నారు స్థానికులు. టౌన్ ప్లానింగ్ అధికారులకు మామూళ్లు అందితే అక్రమ నిర్మాణాలను కూల్చరని, మామూళ్లు అందకపోతే వెంటనే కూల్చుతారని తీవ్ర విమర్శలు ఉన్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు ఎన్ని ఇచ్చినా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, ఇకనైనా అధికారులు అక్రమ నిర్మాణాలకు సహకరించకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా కాపాడాలని లేకుంటే ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేస్తున్న స్థానిక ప్రజలు





# ప్రజా పాలనాకు ఏడాది




- గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయింది తెలంగాణ
- అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటైంది
- సంపూర్ణ మెజారిటీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

హైదరాబాద్

రాష్ట్రంలో నియంత పాలనకు చరమ గీతం పాడి ఏడాది అయ్యింది. ప్రజా పాలన ఏర్పాటుకు సంపూర్ణంగా సహకరించిన తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. గడీల పాలన, ఫామ్ హౌస్ పాలనతో విసిగిపోయింది తెలంగాణ. అవినీతి, కుటుంబ పాలనకు స్వస్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటైంది. సంపూర్ణ మెజారిటీ ఇచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మద్దతు ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు చెప్పారు.ఏడాది పాలనలో ముఖ్యమంత్రి - మిగతా3లో

## హిందూ సంఘటన

# సామాజిక సేవ దేశ రక్షణే ఆర్ఎస్ఎస్ లక్ష్యాలు





...మంత్రి ప్రగడ శ్రీధర్

**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 03:** హిందూ సంఘటన సామాజిక సేవ దేశ రక్షణ లక్ష్యాలుగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ పని చేస్తుందని ఆర్ఎస్ఎస్ నల్లగొండ విభాగ్ కార్యవాహ మంత్రి ప్రగడ శ్రీధర్ అన్నారు. 1925వ సంవత్సరంలో ప్రారంభించబడిన ఆర్ఎస్ఎస్ 100సంవత్సరాలు పూర్తి చేసుకొంటున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం శ్రీ రామకృష్ణ విద్యాలయం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ అంటే గిట్టని సంస్థలు ఎన్ని ఆటంకాలు కలిగించినా అన్నింటిని అధిగమించి తన కార్యకలాపాలను నిరాటంకంగా కొనసాగిస్తూ వస్తోందని చెప్పారు. ఆర్ఎస్ఎస్ అంటే గిట్టని లోకనాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఎమర్జెన్సీ సమయంలో జైల్లో తనతో పాటు ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తల క్రమశిక్షణ అంకితభావాలను చూసి ఆర్ఎస్ఎస్ అంటే "రెడీ ఫర్ సెల్ఫ్ లెస్ సర్వీస్" అని కొత్త నిర్వచనం తో శ్లాఘించడం మరచిపోకూడదని గుర్తు చేశారు. మనమంతా శాఖలను పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి ముందు పట్టణ వీధుల్లో స్వయం సేవకులతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బండి రాజుల శంకర్ కమటం రమేశ్ కటకం లక్ష్మణ్ కుండె మధు పత్తి ఆదర్శ్ చిరిగె శ్రీనివాస్ కుమార్ బడుగు జహంగీర్ పసుపు నూరి వీరేశం తోట మల్లయ్య గంగేశ్ సృజన్ పల్ల జోగి రెడ్డి పాశం శంకర్ కొత్త బాల్ రెడ్డి తరిగొప్పుల రమేశ్ బందెల సుభాష్ గంగదారి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాలించే నైతిక అర్హత కాంగ్రెస్ కు లేదు

...బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబరు 03:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 6 గ్యారంటీల గారడీ ఆరు అబద్ధాలు 66మోసాల పాలన కొనసాగిస్తుందని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర బిజెపి పార్టీ పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ వృద్ధులకు 4వేల పింఛన్ రైతు భరోసా రైతు కూలీలకు 12వేల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఇరువై ఐదు వందలు కళ్యాణ లక్ష్మి తులం బంగారం తదితర పథకాలు అమలుకు దిక్కు లేదని అలాగే ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వకుండా డిక్లరేషన్ ల పేరుతో ఓట్లు దండుకున్నారని విమర్శించారు. 100రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలించే నైతిక అర్హత లేదని వెంటనే అధికారం నుండి దిగిపోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ వెల్ఫేర్ మంత్రి గా కూడా ఉండి 48 మంది విద్యార్థులు అస్వస్థకు గురై కొందరు ఆత్మ హత్యలకు పాల్పడితే కాపాడలేని దుస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. ఆలేరు పట్టణంలో 30పడకల ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామనడంతో పాటు ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామనడమే కాక రైల్వే అండర్ పాస్ తదితర హామీలు నెరవేర్చకపోవడం పట్ల కాంగ్రెస్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కళ్లెం రాజు ఉపాధ్యక్షులు పత్తి రాజు అయిలి సందీప్ జిల్లా నాయకులు బడుగు జహంగీర్ సముద్రాల శ్రీనివాస్ మర్రెడ్డి నరసింహారెడ్డి పసుపునూరి వీరేశం పట్టణ కార్యదర్శులు సుంకరి సృజన్ కుమార్ ద్వారపు రమణ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు పూల హనుమంతు ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు సుక్కరాజు బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు భోగ శివ పట్టణ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఎగ్గిడి సంపత్ బీజేవైఎం నాయకులు కంతుల శంకర్ మైదం భాస్కర్ పాశికంటి సంపత్ సాయిబాబా సోషల్ మీడియా కన్వీనర్ కటకం వెంకటేష్ సీనియర్ నాయకులు పంపరి లక్ష్మీనారాయణ పత్తి రాములు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు నటిస్తున్నారు.

## సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసేది కమ్యూనిస్టులే



**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబర్ 03:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు ఈనెల 15, 16,17 వ తేదీల్లో జరిగే మహాసభలను విజయవంతం చేయాలని అడ్డ గూడూరు మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసిన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ డిసెంబర్ 15 వ తారీకు చౌటుప్పల్ మండల కేంద్రంలో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతోంది ఈ బహిరంగ సభకు అడ్డ గూడూరు మండల ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి బుర్రు అనిల్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అనేక సమస్యలతో సతమతమవుతున్న నూతన మండలమైనప్పటికీ అధికారులు, ఎమ్మెల్యేలు మారుతూ ఉన్నారు తప్ప ఈ ప్రాంతంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా మండల పరిస్థితి కడు దయనీయ పరిస్థితిలో ఉందని నిత్యం ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ప్రజలను చైతన్య వంతం చేయడంలో సీపీఎం పార్టీ ముందంజలో ఉందన్నడానికి నిదర్శనంగా ఉంది కాని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమవుతూ ఉన్నాయని అన్నారు మండలాన్ని అభివృద్ధి చేయకపోతే ప్రజా పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు వల్లంభట్ల శ్రీనివాసరావు, మండల కమిటీ సభ్యులు గుడెపు ఎల్లయ్య,మాదను థామస్,లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఏడాది ప్రజా పాలనపై

# సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నారు



పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు

**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 03:** బిఆర్ఎస్ పార్టీ ధృతరాష్ట్ర, అవినీతి,అక్రమ పాలన అంతమొందించి,కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ ప్రజా పాలనతో తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయని సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం పెబ్బేరు మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు రైతులను సన్మానించి సంబరాలు జరుపుకున్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా, కుల గణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే..సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని,ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. గతంలో రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ పార్టీ పాపాలు తెలంగాణ ప్రజలకు శాపాలు గా మారాయని ఆరోపించారు.బీఆర్ఎస్ పార్టీ చేసిన పాపాలను కడుగుతూ ప్రజలకు ఆమోదయోగ్యమైన ప్రజాపాలన ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తుందన్నారు.ప్రజా పాలనను అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే 20 సంవత్సరాల పాటు అధికారంలో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరమోని రాములు యాదవ్,దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి,గంధం రాజశేఖర్,గంధం రంజిత్ కుమార్,బీరం రాజశేఖర్ రెడ్డి,నరసింహనాయుడు,శివ సాయి,రవీందర్ నాయుడు ,దారపోగు వెంకటేష్, చంటి, కౌన్సిలర్ అక్కమ్మ,భారతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జి లు ప్రజా ప్రతినిధులతో సమావేశం



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబరు 03:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జి లతో మాజీ ప్రజా ప్రతినిధులతో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల టౌన్ ఇంచార్జి రాచకొండ యాదగిరి బాబు మాట్లాడుతూ పట్టణం లోని అన్ని కమిటీలు శక్తీ కేంద్ర ఇంచార్జి లు బూత్ అధ్యక్షులు కమిటీలు పార్టీ సూచించిన నియమ నిబంధనలకు అనుగుణంగా ఇచ్చిన సమయం లోపు అన్ని కమిటీలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ శక్తి కేంద్ర ఇన్చార్జి లు పట్టణ, జిల్లా బీజేపీ పదాధికారులు, బిజవైఎం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సంక్షేమం కోసమే ఇందిరమ్మ ప్రభుత్వం

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 03:** పేద ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ఎమ్మెల్యే దొంతి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చుతుందన్నారు. గృహ జ్యోతి ఉచిత విద్యుత్తు 500 రూపాయలకే వంట గ్యాస్ రైతులకు రెండు లక్షల రూపాయల రుణ మాఫీ సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు సంవత్సర కాలం లోనే నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని ఎమ్మెల్యే దొంతి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని నమ్మి తెలంగాణ ప్రజలు ఓట్లేసి గెలిపించారని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ ఉద్యోగుల ను ఎమ్మెల్యే మాధవరెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్ పర్సన్ గుంటి రజిని మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కౌన్సిలర్లు బత్తిని రాజేందర్ ఎలకంటి విజయ్ కుమార్ ఓర్సు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

అడ్డ గూడూరు బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి విజినా చౌదరి

**షణ్ముఖ వెలుగు ప్రతినిధి అడ్డ గూడూరు ప్రతినిధి 03:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో మంగమ్మ గూడెం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో వృక్షశాస్త్రం సబ్జెక్టు బోధించడానికి అతిథి అధ్యాపకుల నియామకం కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి విజినా చౌదరి మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో అర్హతలు ఎమ్మెస్సీ బాటనీ లేదా ఎమ్మెస్సీ బీఈడీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు పూర్తి వివరాల కొరకై ప్రిన్సిపాల్ బి విజినా చౌదరి 7032814727 అనే నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని తెలిపారు.

## జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

పోలీసు స్టేషన్ తనిఖీలో పాల్గొన్న ట్రైనీ ఐపిఎస్ వసుంధర యాదవ్







**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి డిసెంబరు 03 :** కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్ ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మికంగా తనిఖీ చేసారు. పోలీస్ స్టేషన్ లో హాజరు లో ఉన్న సిబ్బందితో మాట్లాడుతూ వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు వాటికి గల కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ సీసీటీఎన్ఎస్ రిసెప్షన్ కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్ లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్ పెక్టర్ వరగంటి రవి, ఎస్సై ఆరోగ్యం కానిస్టేబుల్ నెల్లి మోహన్ సదానందం తదితరులు పాల్గొన్నారు

## పెరిగిన ధరలకు అనుగుణంగా
# హమాలీల కూలీ రేట్లను పెంచాలి

**తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా**

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి డిసెంబరు 03**

పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లను పెంచాలని ఏఐఎఫ్టియు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం డిమాండ్ చేశారు. నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం మండల కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీల కూలీ రేట్లను పెంచాలని రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతులకు ఉపయోగిస్తున్న ప్లాస్టిక్ సంచులను నిషేధించాలని డిమాండ్లతో మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ టి యు (న్యూ)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మోడం మల్లేశం హజరై మాట్లాడుతూ గతంలో యాజమాన్యాలతో హమాలీ కార్మికులు చేసుకున్న రేట్ల ఒప్పందం డిసెంబర్ 21 తో ముగుస్తున్నందున మళ్లీ నూతన రేట్ల ఒప్పందం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్య వైద్యం కనీస సౌకర్యాలు లేక పేదలకు అందని ద్రాక్ష లాగా మిగిలిపోయిందన్నారు. దీని మూలంగా కార్మికులు నిరంతరం శ్రమించినప్పటికి పిల్లలను మంచి చదువులు చదివించుకోలేక మంచి వైద్యం అందించకోలేక కనీసం రెండు పూటలా తిండి పెట్టలేని దుర్భర పరిస్థితులు కార్మికులు ఎదుర్కొంటున్నారని అన్నారు. దీనికి తోడు పాలకులు తీసుకువస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలంగా కార్మిక వర్గం నిరంతరం శ్రమ దోపిడికి గురి అవుతున్నదని విమర్శించారు. ప్రధానంగా కేంద్రంలోని బిజెపి సర్కార్ రెండవ దఫా అధికారంలోకి వచ్చిన తర్వాత కరోనా సమయంలో అనేక సంవత్సరాలుగా పోరాడి అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులను చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకు వచ్చిందని అన్నారు. ఇది కార్మిక వర్గానికి తీవ్రమైన నష్టకరమైనవిగా అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మిక కోడ్ లను రద్దుచేసి గత కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికుల పాత రేట్లు పైన 50 శాతం పెంచి ఇవ్వాలన్నారు. కార్మికులు పనిచేసే ప్రదేశాలలో త్రాగునీటి సౌకర్యం విశ్రాంతి కోసం షెడ్లు నిర్మాణం మరుగుదొడ్లు తదితర సౌకర్యాలను కల్పించాలన్నారు. 50 సంవత్సరాల నిండిన ప్రతి హమాలీ కార్మికుడికి నెలకు 5000 రూపాయల పించన్ సౌకర్యం కల్పించాలన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తీసుకువచ్చి కనీస వేతనాలు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం డివిజన్ కార్యదర్శి ఈరెల్లి రామచందర్ మిల్ అండ్ హమాలీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవ అధ్యక్షులు చిన్న పెల్లి పోశాలు అధ్యక్షులు కందుల లింగయ్య కార్యదర్శి కొనక్కటి రమేష్ ఉపాధ్యక్షులు చంద్రమౌళి ఉపాధ్యక్షులు గాదే సాంబయ్య ఏకాంబరం సహాయ కార్యదర్శి రవి ఐలయ్య మండల నాయకులు పుల్లన్న వెంకన్న గుగ్గిళ్ళ రాజు చిన్న కొమురయ్య గుంశ బద్రు మలికంటి సత్యం కలకోట మురళి తోటకూరి కుమార స్వామి భూలక్ష్మి లచ్చమ్మ భద్రమ్మ యాదమ్మ బొందాలు తోకల నరేష్ మల్లేష్ దయాకర్ బండి సాగర్ పెర్నక వెంకన్న మహేష్ నరేష్ యాకూబ్ సుక్క వీరన్న అంకుష్ నాగరాజు స్వామి సురేష్ వెంకన్న రాములు కొమురయ్య సదయ్య కిషన్ రవీందర్ మురళి సాగర్ తదితరులు పాల్గొన్నారు.




## షణ్ముఖ వెలుగు ఎఫెక్ట్...
# కదిలిన అధికార యంత్రాంగం హెచ్చరిక సూచిక బోర్డు ఏర్పాటు


వెలుగు
నరకానికి దారి పురుషోత్తమాయగూడెం ఆకేరు ప్రవాహ బ్రిడ్జి
www.shanmukhavelugu.com
27 Nov 2024 - Page 4






**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబరు 03:** "నరకానికి దారి పురుషోత్త మాయ గూడెం ఆకేరు ప్రవాహ బ్రిడ్జి"అనే శీర్షికతో నవంబరు 26న వార్త రాసిన కథనానికి భారీ స్పందన సంబంధిత అధికారులు స్పందించి బ్రిడ్జి కి ఆనుకొని ఉన్న రోడ్డుకు ఇరువైపులా లోయలాగా ఉన్న ప్రదేశాలను మట్టిని నింపి రోడ్డుకు ఇరువైపులా ప్రమాద సూచిక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు స్థానిక ప్రజలు తమ సమస్యను సంబంధిత అధికారులకు తెలిసేలా చేసేందుకు షణ్ముఖ వెలుగు పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు మరియు శాశ్వత రోడ్డు నిర్మాణం చేపట్టాలని పరిసర ప్రాంత ప్రజలు కోరుకున్నారు.

# జమ్మికుంట లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ

**మహిళా సంఘం సభ్యులకు చెక్కు పంపిణీ...**

**మునిసిపల్ కార్మికులకు సన్మానం..**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి డిసెంబరు 03:** జమ్మికుంట మున్సిపాలిటీ అధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా అర్బన్ డే కార్యక్రమం సందర్భంగా మంగళవారం ర్యాలి నిర్వహించారు. ముందుగా మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మునిసిపల్ కమీషనర్ మొహమ్మద్ ఆయాజ్ లు జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. పాత మునిసిపల్ కార్యాలయం నుండి సుమారు 650 మంది సంఘం సభ్యులు, మునిసిపల్ సిబ్బంది తో కలిసి పట్టణ పురవీధుల గుండా సువర్ణ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలి నిర్వహించారు. అనంతరం మహిళా సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి, వారిని అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ పి శ్రీధర్, మునిసిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, మునిసిపల్ కమీషనర్ అయాజ్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో 139 మునిసిపాలిటి ల్లో ఎక్కడా చేయలేని కార్యక్రమాలు పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్, ఈ ఎస్ ఐ కార్డుల పంపిణి, హెల్త్ కార్డుల పంపిణి వంటి ఎన్నో కార్యక్రమాలు జమ్మికుంట మునిసిపాలిటి నిర్వహిస్తుందని అయన అన్నారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యమే పట్టణ ప్రజల ఆరోగ్యం అని ఉద్దేశ్యంతో ఈ హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందన్నారు. పట్టణంలో పారిశుధ్య కార్మికులు వెన్నుపూస లాంటి వారని, వారు లేకపోతే పట్టణ అభివృద్ధి జరగదని వారు అన్నారు.

ఈ కార్యక్రమలో ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ అధ్వర్యంలో 14 మంది వైద్యులతో హెల్త్ క్యాంపు నిర్వహించగా, కార్మికులు సంఘం సభ్యులు ఆర్థోపెడిక్, ఫిజిషియన్, సర్జన్ లకు చెందిన వైద్యులు పరీక్షించి, పరీక్షలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న 12 మంది కార్మికులకు, 4 వాటర్ సప్లై వర్కర్స్, 5 సంఘం సభ్యులకు, ఇద్దరు వార్డ్ ఆఫీసర్ లకు, సానిటరీ ఇన్స్ పెక్టర్ సదానందం, కంప్యూటర్ ఆపరేటర్ కుమార్, ఇద్దరు బిల్ కలెక్టర్ లకు, టౌన్ ప్లానింగ్ చైన్ మెన్, ఇద్దరు అటెండర్ లకు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మెన్ దేశిని స్వప్న కోటి, మునిసిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ నరేష్, జూనియర్ ఎకౌంటు ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డీ హెల్త్ అసిస్టెంట్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, వాణి, ఇంచార్జి టి.ఎం.సి. మానస, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మునిసిపల్ కౌన్సిలర్ లు, సిఎల్ అర్పిలు, అర్పిలు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, జవాన్లు, పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.





## నేడు సంయుక్త కిసాన్ మోర్చా
## ఎస్కేయం ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నా

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి డిసెంబరు 03 :** సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఆధ్వర్యంలో డిసెంబర్ 4 న ఉదయం 10 గంటలకు ఇందిరాపార్కు దగ్గర ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. మంగళవారం రోజున ఇల్లంతకుంట లో తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు చెల్పూరి రాము మాట్లాడుతూ సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం ఆధ్వర్యంలో నేడు ఇందిరాపార్క్ దగ్గర జరగబోయే ధర్నా కార్యక్రమాన్ని ఇల్లంతకుంట మండలం తో పాటు కరీంనగర్ జిల్లా లోని, వివిధ మండలాల గ్రామాల నుండి కౌలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కౌలు రైతులకు పిలుపునిచ్చారు. 2011 చట్టం ప్రకారం కౌలు రైతులకు లోన్ ఎలిజిబుల్ కార్డులు ఇవ్వాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా కౌలు రైతులకు రైతు భరోసా, రైతు భీమా, పంటల భీమా, రుణ సౌకర్యం, రుణమాఫీ కల్పించాలని అన్నారు.



## తెలంగాణ మలిదశ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతాచారి కి నివాళి




**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబరు 03:** మలి దశ తెలంగాణ తొలి ఉద్యమకారుడు కీర్తిశేషులు శ్రీకాంతాచారి 15 వ వర్ధంతి సందర్భంగా మరిపెడ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎర్ర అనంతరావు పుష్పగుచ్ఛాలు తో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీకాంతాచారి తెలంగాణ ఆవిర్భావం కోసం ఎనలేని కృషి చేశారని వారి యొక్క సేవలను కొనియాడారు. తదుపరి అందరూ వారి యొక్క ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్ బయగాని ఉపాధ్యాయులు జనార్ధన చారి, దేవుల, శ్రీశైలం నెహ్రూ ప్రకాష్ రమేష్ రెడ్డి ప్రసాదరావు లెనిన్ సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు అనిత సుధా మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే మెఘా రెడ్డి చేయూత



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 03 :** పెబ్బేరు మండలం శాఖ పూర్ (వై) గ్రామానికి చెందిన రాజంపేట సంధ్య పాగ నాగమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు న్యాయవాది కావాలి గోవిందు నాయుడు ఎమ్మెల్యే మెఘా రెడ్డి కి విషయం తెలియజేగ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెఘారెడ్డి మృతురాలి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయలు పంపించగా కావాలి గోవిందు నాయుడు గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలసి అందజేశారు. అందజేసిన వారిలో రామకృష్ణ రమేష్ ఉషన్ రంజాన్ మన్యం శ్రీకాంత్ చెన్న కేశవులు నాగ రాజు యాదయ్య ఆటో మధు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే సర్వేలో పాల్గొంటాం

**సిఐటియు ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల నిరసన...**

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న**




**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి డిసెంబరు 03:** 2021,2023 సంవత్సర కాలంలో వివిధ సందర్భాలలో నిర్వహించిన సర్వే లకు సంబంధించి పెండింగ్ లో ఉన్న బిల్లులు చెల్లిస్తేనే నేడు నిర్వహించే కుష్టు వ్యాధి సర్వేలో పాల్గొంటామని మరిపెడ మండల ఆశా కార్యకర్తలు స్పష్టం చేశారు. మంగళవారం మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నాయని ఆయన విమర్శించారు. 2021 2023 సంవత్సరంలో ఎల్పిడి సి , హెచ్ బి ఎన్ సి , హెచ్ బి వై సి ఇతర ఒకేషనల్ సర్వేలలో ఆశా కార్యకర్తలు పనిచేసిన వారికి ఇవ్వాల్సిన బిల్లులను ప్రభుత్వాలు చెల్లించకుండా పెండింగ్ లో పెట్టారని వీరన్న ఆరోపించారు. ఆశా కార్యకర్తలను ప్రభుత్వాలు వెట్టిచాకిరి కి గురి చేస్తున్నాయని అన్నారు. డిసెంబర్ 2 నుండి 15 వ తారీకు వరకు నిర్వహించే కుష్టు వ్యాధి గ్రహస్తుల సర్వేను బహిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా కార్యకర్తలు ఎవరు కూడా సర్వేలో ఉండమని తేల్చి చెప్పుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతు రవి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల జిల్లా కార్యదర్శి వంగూరి ఉపేంద్ర, మండల అధ్యక్షురాలు ఆసియా, కార్యదర్శి సునీత, సంపూర్ణ ఉమా రాణి ,శ్రీలత, శైలజ, శ్రీదేవి, లలిత, అరుణ ,జ్యోతి, పావని, విజయ, ధనమ్మ, బుజ్జి, మాధవి, వీరలక్ష్మి, పార్వతమ్మ, తదితరులు ఉన్నారు.

## భగవద్గీత మానవాళికి వెలుగు రేఖ

**కంఠస్థం శ్లోకాల పోటీల్లో సింహాద్రి కి ప్రశంసా పత్రం**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి డిసెంబరు 03:** మానవాళి సన్మార్గం లో నడిచి సమాజ శ్రేయస్సు కోసం శ్రీ కృష్ణ పరమాత్మ అందజేసిన దివ్యమైన గ్రంథం ప్రతి ఒక్కరూ పఠించి ఆచరించాలని ఇస్కాన్ నిర్వాహకులు శ్రీ జీవ దాస్ అన్నారు. ఖమ్మం జిల్లాలో విద్యార్థులకు మంగళవారం విశ్వ హిందూ పరిషత్ ఇస్కాన్ సంయుక్తంగా నిర్వహించిన భగవద్గీత శ్లోకాల కంఠస్థం పోటీల్లో మరిపెడ బంగ్లా టీ ఎస్ మోడల్ స్కూల్ కు చెందిన దాసరోజు సింహాద్రి రామానుజ చారి భక్తి యోగం లోని 20 శ్లోకాలు పఠనం చేసి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఆయనకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రం, భగవద్గీత అందజేశారు. ప్రతి విద్యార్థి గీత చదివి రాత మార్చుకోవాలని తెలిపారు.

## ఇచ్చిన హామీలకు ప్రజా ప్రభుత్వం

# కట్టుబడి ఉన్నది- ఎమ్మెల్యే రాంచద్ర నాయక్

**బిఆర్ఎస్ వారివి తప్పుడు మాటలు**

**సంక్రాంతికి ఇందిరమ్మ గృహాల కేటాయింపు ప్రక్రియ**

**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి డిసెంబరు 03:** ఎన్నికల వేల ఇచ్చిన అన్ని హామీలకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి వుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ అన్నారు ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా మున్సిపల్ కమీషనర్ నరేష్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాంచద్ర నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల అభివృద్ధి కై అహర్నిశలు పని చేస్తుంది, ఎన్నికల వేల ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 5 వందల రూపాయలకే గ్యాస్ 200 వందల లోపు యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ వంటి పథకాలతో ప్రజా అభిమానం పొందు తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకులు తప్పుడు కూతలు కూస్తున్నారని అన్నారు డోర్నకల్ నియోజక వర్గానికి ఇప్పటి వరకు తాను 150 కోట్ల నిధులు తీసుకు వచ్చి నియోజక వర్గాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నామని అమృత్ పథకం లో భాగంగా మరిపెడ, డోర్నకల్ మున్సిపాలిటీ లకు 35 కోట్ల చొప్పున 70 కోట్ల రూపాయల నిధులు రావడం జరిగింది, మరిపెడ మున్సిపాలిటీ లో 25 కోట్ల రూపాయలతో రాబోయే 25 సంవత్సరాల నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి ప్రాజెక్ట్ నిర్మాణం తో పాటు 10 కోట్లతో సిమెంట్ రోడ్లు,మురుగు కాలువల నిర్మాణం కొరకు వినియోగించడం జరుగుతుందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం హాస్టల్ పిల్లల మెస్ చార్జీలు 40 శాతం మేర పెంచిందని మన నియోజక




వర్గానికి ఇంటిగ్రెటెడ్ స్కూల్ కేటాయింపు ఆనందదాయక మైన విషయమన్నారు, వచ్చే సంక్రాంతి కి డోర్నకల్ నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ గృహా పథకానికి అంకురార్పణ జరుగుతుందని ఇచ్చిన మాట ప్రకారం పెంచిన మొత్తం తో సంక్రాంతి కి రైతు బంధు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కౌన్సిలర్ విసారపు ప్రగతి, కో ఆప్షన్ మెంబర్ దేవర శెట్టి శ్రీలత , మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘు వీరా రెడ్డి, జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్, ఎండీ అజీజ్, ఎండీ అఫ్సర్, ఎండీ అశ్రఫ్,మాజీ సర్పంచ్ పానుగోత్ రాం లాల్ షేక్ అఫ్జల్,కారంపూడి ఉపేందర్, బోర గంగయ్య,విసారపు శ్రీ పాల్ రెడ్డి,కుడితి నరసింహ రెడ్డి,అలవాల ఉపేందర్, గుండగాని వెంకన్న, దేవర శెట్టి లక్ష్మీనారాయణ, దేవర శెట్టి కృష్ణమూర్తి,ముదిరెడ్డి నరేష్ రెడ్డి, కొంపెల్లి సురేందర్ రెడ్డి,గంధసిరి బిక్షపతి,సర్వర్ పాషా,జాటోత్ సురేష్, భాషిపంగు రవికాంత్,లెజెండ్ పర్శరాముల తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కటింగ్




**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబరు 03 :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వనపర్తి జిల్లా మదనా పురం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసిన మండల నాయకులు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, మదనా పురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లె పాగా ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆవుల రాఘవేంద్ర, టౌన్ అధ్యక్షులు రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకట్ నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మణి వర్ధన్ రెడ్డి,మాజీ మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్,మార్కెట్ డైరెక్టర్ జానయ్య,నాయకులు శ్రీను హనుమాన్ రావు,అజ్జకోలు రాజిరెడ్డి,వడ్డె రాములు,మాజీ ఎంపిటిసి కురుమయ్య, రవీందర్ రెడ్డి,నెలివిడి మాజీ సర్పంచ్ కొండన్న,శంకరంపేట గ్రామ అధ్యక్షులు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో

# అమరుడు కాసోజి శ్రీకాంతాచారి వర్ధంతి




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి డిసెంబరు 03:** మెట్ పల్లి స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ మొదటి దశ పోరాటంలో తొలి అమరుడై ప్రాణాలు కోల్పోయిన అమరుడు కాసోజి శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంఘం భవనంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షులు నాంపల్లి సింహాద్రి ,ఇల్లెందుల శ్రీధర్, నాంపల్లి మారుతి ,కోటగిరి సంతోష్ ,సుంకం మహేందర్, వంగల మహేందర్ ,శ్రీధర్, కలికోట రాం బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు

## సులువుగా డబ్బులు సంపాదించాలని

# ఓ ఇంటికి కన్నం వేసిన తండ్రి కొడుకులు,ఒక దొంగ...

**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 03 :** పోలిసుల చేతికి చిక్కి కటకటాల పాలైన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాలానగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీసీపీ సురేష్ వెల్లడించిన వివరాల ప్రకారం కృష్ణా జిల్లా ఉయ్యూరు గ్రామానికి చెందిన సంపంగి లక్ష్మణ్(44), గుడ్లవల్లేరు గ్రామానికి చెందిన గుమ్మడి మురళీ(54)లు వివేకానంద నగర్ లోని ప్రకాష్ ఇంజినీరింగ్ కార్యాలయం వ్యాపార భాగస్వాముల వద్ద డ్రైవర్లు గా పని చేస్తున్నారు. అదే కంపెనీకి చెందిన మధుసూదన్ రావు, వ్యాపారం నిమిత్తం తరచూ నగదు లావాదేవీలు చేస్తుండటం గమనించిన ఆ ఇద్దరు డ్రైవర్లు సులువుగా డబ్బులు సంపాదించేందుకు చోరీ కి పన్నాగం పన్నారు. మధుసూదన్ రావు ఇంటిలో లేని సమయాన్ని గమనించి సంపంగి లక్ష్మణ్, గుమ్మడి మురళి తన కొడుకు గుమ్మడి నాగశంకర్ లతో కలిసి




గత నెల 28 వ తేది జయా నగర్ కాలనీలోని మధు సూదన్ రావు ఇంటి తాళాలు పగులగొట్టి చోరీ కి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు, సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి, ముగ్గురిని అరెస్ట్ చేశారు. చోరీ కి గురైన 80 తులాల బంగారు ఆభరణాలు, 175 గ్రాముల ముత్యాల




ఆభరణాలు, 157 వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు చోరీ సమయంలో ఉపయోగించిన మూడు సెల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. చోరీ కేసు చేదనలో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి డీసీపీ సురేష్ రివార్డులు అందజేశారు.

## ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి డిసెంబరు 03:** మెట్ పల్లి మున్సిపల్ కార్యాలయం పక్కన మంగళవారం ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను ప్రారంబించిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ మున్సిపల్ చైర్మన్ రాణవేని సుజాత సత్యనారాయణ తో కలిసి ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు శుచి రుచికరమైన టిఫిన్ లు అందించాలనే ఉద్దేశ్యంతో రాజ రాజేశ్వర పొదుపు సంఘానికి ప్రభుత్వం రుణం ఇప్పించి టిఫిన్ సెంటర్ ఏర్పాటు చేయటం జరిగిందని అలాగే తొమ్మిది మహిళ పొదుపు సంఘాలకు ఒక కోటి 5 లక్షల రూపాయల జంబో చెక్కు ఇవ్వడం జరిగిందని తెలిపారు ఇట్టి కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, కౌన్సిలర్ లు, మున్సిపల్ డి ఈ నాగేశ్వర్, మెప్మా టిఎంసి సోమిడి శివ మరియు మెప్మా అధ్యక్షులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు

## విద్యకు అధిక ప్రాధాన్యం

# ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మెస్ చార్జీలు పెంచిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
- దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తాం
- మదనా పురం అధ్యక్షుడు బి.మహేందర్ నాయుడు






**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబరు 03:** ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని బిసి పొలిటికల్ జెఎసి మదనా పురం మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా మదనా పురం మండల కేంద్రంలోని కేజీ బీవీ పాఠశాలను సందర్శించి, ప్రత్యేక అధికారి రేణుక సమక్షంలో వంటగది,వసతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చామన్నారు.మెనూ ప్రకారం భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు.ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే మెస్ కాస్మొటిక్ చార్జీలు 40% పెంచిందన్నారు. ఇక్కడ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని,బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ప్రహరి గోడ లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు మంచి భోజనం,వసతి కల్పిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడ్ అంజన్న యాదవ్,రాఘవేందర్ గౌడ్, శివశంకర్,తదితరులు పాల్గొన్నారు.

## టిపిపిసి డెలిగేట్ సుజిత్ రావు కూన గోవర్ధన్ లను

# ఘనంగా సన్మానించిన మున్సిపల్ కాంట్రాక్టర్ ల సంఘం



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి డిసెంబరు 03 :** మెట్ పల్లి మున్సిపల్ కాంట్రాక్ట్ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టీ పీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ను ఇటీవల మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కూన గోవర్ధన్ ను కాంట్రాక్టర్ సంఘం అధ్యక్షులు బూరం లక్ష్మణ్ కాంట్రాక్టర్లతో కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు అనంతరం వారికి మున్సిపల్ కాంట్రాక్టు పనులు చేసిన ఆరు కోట్ల బకాయిలు త్వరగా మంజూరు చేయించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బురం లక్ష్మణ్, జక్కం రాజేష్ చందా రామకృష్ణ, బడే లక్ష్మణ్ జంగిడి లింబాద్రి , షా బీర్ తిరుచుల్లా అర్జున్, సత్యనారాయణ ,మహేందర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ వికలాంగుల

# దినోత్సవ వేడుకలలో పాల్గొన్న- వొడితల ప్రణవ్




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి 03:** హుజురాబాద్ పట్టణంలో వికలాంగ సోదరులతో కలిసి అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ వికలాంగ సోదరులకు ఎల్లవేళలా అండగా వుంటానని తెలియచేశారు



## మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ ను

# పరిశీలించిన చైర్మన్ కూన గోవర్ధన్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి డివిజన్ ప్రతినిధి డిసెంబరు 03:** మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ యాడ్ ను వ్యవసాయ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ పరిశీలించారు ఈ సందర్భంగా చైర్మన్ కూన గోవర్ధన్ మాట్లాడుతూ రైతులకు గన్ని సంచులు తక్కువ ఉండడంతో ఉన్నతాధికారులతో మాట్లాడానని నేడు 3000 గన్ని సంచులు మార్కెట్ యార్డ్ కు వస్తాయని తెలిపారు రైతులకు ఏ ఇబ్బంది కలగకుండా చూడాలని వడ్లు కొనుగోలు సొసైటీ అధికారులను ఆదేశించారు . మార్కెట్ కు వచ్చిన రైతులను అడిగి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి సూపర్వైజర్ హరికృష్ణ కంప్యూటర్ ఆపరేటర్ సతీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com